డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ

# చిరుధాన్యాల

# కొరకు

# మ్యానిఫెస్టో

**అక్టోబర్ 01, 2018**

మీ రాజకీయ పార్టీలు అన్నీ కూడా వ్యవసాయ రంగం మరియు ఆహార ఉత్పత్తుల రంగాలకు సముచిత ప్రాధాన్యం ఇస్తున్నాయి. అది మాకు చాలా సంతోషం కలిగిస్తోంది. అదే సమయంలో ప్రస్తుతం చిరుధాన్యాలు (మిల్లెట్స్) మన దేశ భవిష్యత్తుకు చాలా కీలకమైన అంశంగా గుర్తించాలని ఆశిస్తున్నాము. ఎందుకంటే రానున్న కొన్ని దశాబ్దాలలో దేశంలోని పేద ప్రజలకు ఆహార భద్రతను అందించడంలో చిరుధాన్యాల ప్రాధాన్యతను ముందుగా అన్ని రాజకీయ పార్టీలు గుర్తించడం అత్యవసరం. అందుకు దిగువన తెలిపిన కారణాలు పరిగణనలోకి తీసుకోవాలని ఆశిస్తున్నాం.

1. దేశంలో ఆహారోత్పత్తుల సాగు విస్తీర్ణం క్షీణించిపోతోంది. ఇది తెలంగాణలో మరింత వేగంగా సాగిపోతోంది. అంటే సాధారణ నిరుపేద ప్రజానీకానికి ఆహార భద్రత కల్పించడం సమస్యగా మారుతోంది. పత్తి, చెరకు వంటి వాణిజ్య పంటల సాగు ఎక్కువవుతోంది. ఈ క్రమంలో ఇప్పటి వరకు ఆహార ఉత్పత్తులు సాగులో ఉన్న కొద్ది పాటి విస్తీర్ణం కూడా వాణిజ్య పంటల సాగుకు మళ్ళించడం జరుగుతోంది. ఈ కారణంగా మన ఊహకు కూడా అందని దారుణమైన పరిస్థితి ఏర్పడబోతోంది.

2. ఇటీవలి సంవత్సరాలలో జాతీయ స్థాయిలో కానీ, అంతర్జాతీయ స్థాయిలో కాని అనేక వేదికలపై జరుగుతున్న చర్చల్లో ఆహార భద్రత ప్రాధాన్యత కన్నా పోషక విలువలతో కూడిన ఆహారానికి ఎక్కువ ప్రాముఖ్యం వెల్లడి అవుతోంది. ఈ ధోరణి ఇండియాలో కూడా చాలా ఎక్కువగా కనిపిస్తోంది. వాస్తవానికి మన దేశంలో ఆహారోత్పత్తి చాలా ఎక్కువ. కానీ, ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపం ఎదుర్కొంటున్న, కరువు కాటకాలతో పీడింపబడుతున్న ప్రపంచ దేశాల జాబితాలో సబ్ సహారా దేశాలతో పాటు మన దేశం 128వ స్థానంలో నిలిచింది. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం. ఆర్థిక వ్యవస్థ దూసుకుపోతు అగ్రస్థానంలో ఉన్నట్టు సగర్వంగా ప్రకటిస్తున్న దేశం మనది. అంతేకాదు, ఆహారోత్పత్తి చేస్తున్న దేశాల్లో అతి పెద్దదిగా చెప్పుకుంటున్న దేశంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడటం విచారకరం. తెలంగాణలో పరిస్థితి కూడా ఇదే విధంగా ఉన్నది.

   “ఇండియా” హెల్త్ ఆఫ్ ది నేషన్స్ స్టేట్స్, 2017” పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నివేదిక ప్రకారం స్త్రీలలో పోషకాల లోపం తీవ్రంగా ఉంటున్నదని, పురుషుల్లో ఇది దారి తీస్తున్న కారణంగా ఉన్నదని తెలుస్తున్నది. అంతర్జాతీయ మెడికల్ సైన్స్ అండ్ హెల్త్ జర్నల్ ప్రకటించిన వివరాల ప్రకారం దక్షిణ భారత దేశంలోని రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలోనే అయిదేండ్ల లోపు పిల్లల్లో అత్యధికులు వారు ఉండవలసిన కనీస శారీరిక బరువు వుండటం లేదని తెలుస్తున్నది.

3. సాగునీటి కొరత మన రాష్ట్రం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య. కాగా, వాతావరణ నిపుణులు వాతావరణ మార్పులపై చేసే ముందస్తు అంచనాలు కూడా ఆందోళన కలిగించే విధంగా ఉంటున్నాయి. ఇది మరో సమస్య గానున్నది. ఉదాహరణకు వచ్చే రెండు దశాబ్దాల కాలంలో సాగు అవసరాలకు నీటి లభ్యత దాదాపు శూన్యమేనని వారు చెబుతున్నారు. ఇందుకు వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడమే కారణం కాగలదని వారు హెచ్చరిస్తున్నారు. అందువల్ల తక్కువ నీటితో సాగు చేయడానికి వీలైన పంటలపైనే మనం దృష్టి పెట్టవలసి ఉంటుంది.

4. ఈ రెండు రకాలుగా మనకు ఎదురుకానున్న సమస్యలకు సరైన పరిష్కారం చిరుధాన్యాలతోనే సాధ్యమవుతుంది.

- మన దేశంలోని అసంఖ్యాకమైన పేద ప్రజానీకానికి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని చిరుధాన్యాలు మాత్రమే అందించగలవు.

- చారిత్రికంగా కూడా తెలంగాణ ప్రజల ఆహారంలో చిరుధాన్యాలు ప్రధానంగా ఉంటు వచ్చాయి. అయితే తప్పుడు విధానాలు అనుసరించిన కారణంగా, పోషక విలువలు అంతగా లేని, నీటి వనరులపై ఎక్కువగా ఆధారపడి సాగు చేయవలసిన వరి వంటి పంటల సాగుకు ఇటీవలి సంవత్సరాలలో అధికంగా ప్రోత్సహించడం జరిగింది.

- రాష్ట్రంలోని ప్రజలందరికీ చౌక ధరలకే కొద్ది మాత్రంగానైనా నాణ్యమైన సన్న బియ్యం అందించాల్సిన అవసరంపై మీరంతా ఆలోచన చేస్తున్నారు. ఇది తాత్కాలికంగా మాత్రమే ఊరటనిస్తుందది. ప్రజలను మీ పక్షాన ఆకట్టుకోవడానికి ఉపయోగపడవచ్చు. కానీ దీర్ఘకాలిక భవిష్యత్ ప్రయోజనాలను అందించాలంటే మీ ఆలోచనలో కూడా మార్పు రావాల్సి ఉంది. సన్న బియ్యంతో పాటు పోషక విలువలు అందించే చిరుధాన్యాలను కూడా ఎంతో కొంత పరిమాణంలో ప్రతీ రేషన్ కార్డుదారుకు అందిస్తామని మీరు ప్రకటించాలి. అదే అన్నిటికన్నా ముఖ్యమైన, ప్రయోజనకరమైన విధాన నిర్ణయం అవుతుంది.

5. పేద ప్రజలకు ఉపయోగపడవలసిన ఆహారంలో ఉండవలసిన చిరుధాన్యాలు దారి మార్చుకుని ఇప్పుడు పట్టణ ప్రాంత ప్రజలకు, వారి ప్లేట్లలోకి చేరుతున్నాయి. అందుకు పట్టణ ప్రాంత ప్రజలు విద్యావంతులు కావడమే ఒక కారణం కాగా, చిరుధాన్యాల వల్ల కలిగే మేలు గురించిన సమాచారం వారికి ఎక్కువగా అందుతు ఉంటుంది. అందువల్ల వారు చిరుధాన్యాల గొప్పతనాన్ని, ఉపయోగాల్ని గుర్తించ గలుగుతున్నారు. చిరుధాన్యాలతో తయారుచేసిన పుష్టికరమైన ఆహారాన్ని అందుకుంటున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారు. గ్రామల్లో నివసించే పేద ప్రజలు మాత్రం వాణిజ్య ప్రకటనల ప్రభావంలో పడిపోతున్నారు. ఈ ప్రకటనలు వారిని తప్పుదోవ పట్టిస్తున్నాయి. వారికి మేలు చేసే అంశాలను కాకుండా ఇతర విషయాలను ఈ ప్రకటనల ద్వారా వారికి వినిపిస్తున్నారు. ఆ విధంగా వారు అన్ని విధాలా మోసపోతున్నారు. ఈ అంతరాలను తొలగించి, చైతన్యవంతమైన రాజకీయ పార్టీలు చిరుధాన్యాల విస్తృత ప్రచారానికి ముందుకు వస్తాయని మేము ఆశిస్తున్నాం. అందుకు తగిన సాగు ప్రోత్సాహక విధానాలు చేపట్టి సామాన్య ప్రజానీకానికి తక్కువ ధరలకే చిరుధాన్యాలను సమృద్ధిగా అందించేందుకు రాజకీయ పార్టీలన్నీ కృషి చేస్తాయని ఆశిస్తున్నాము.

6. ఇంకా ఖచ్చితంగా చెప్పాలంటే అన్ని రాజకీయ పార్టీలు దిగువ ప్రస్తావించిన అంశాలను తమ మ్యానిఫెస్టోలలో జతపరచాలని, వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాము. :

## చిరుధాన్యాలను సాగు చేసే రైతులకు ప్రోత్సాహకాలు :

చిరుధాన్యాల సాగును చేపట్టే ప్రతి రైతన్నకు ప్రోత్సాహకాలు అందించాలి. వాటిలో దిగువ తెల్పిన వాటిని చేర్చాలి.

- దేశంలోని ప్రజానీకానికి సరసమైన ధరలకే విలువైన పోషక విలువలతో కూడిన ఆహారం అందజేస్తున్నందుకు తగినట్టుగా బోనస్ ఇవ్వాలి.
- చిరుధాన్యాల సాగును చేపట్టడం ద్వారా విలువైన సాగు నీటి వనరులను ఆదా చేస్తున్నందుకు తగిన బోనస్ అందించాలి.
- అనిశ్చిత వాతావరణ మార్పులను తట్టుకోగలిగిన పంటల సాగును చేపట్టినందుకు బోనస్ ప్రకటించాలి.
- భూసారం స్వల్పంగా ఉండే చౌడు నేలలను సారవంతం చేస్తూ ప్రజలందరికీ సమృద్ధిగా ఆహా రాన్ని, పోషక విలువలను సమకూరుస్తున్నందుకు బోనస్ ఇవ్వాలి.
- ఉష్ణోగ్రతలో మార్పులను, వర్షపాతం హెచ్చుతగ్గులను తట్టుకోగలిగిన రీతిలో సేద్యం చేస్తున్నందుకు ప్రోత్సాహకాలు అందించాలి.

ఈ సూచనలు అన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే చిరుధాన్యాల సాగును చేపట్టిన ప్రతి రైతు లేదా మహిళకు ఈ పంటలను సాగు చేసినంతకాలం ఎకరాకు రూ. 10000/- వరకు అందుతుంది. అదే అటు రైతన్నకు, ఇటు దేశ ప్రజలకు కూడా సరైన రైతుబంధు పథకం అవుతుంది. ఇది కొంత వరకూ ఆర్థికంగా ఖర్చుతో కూడినదిగానే కనిపించవచ్చు. కానీ, ఈ ఖర్చు విషయంలో వాస్తవిక దృక్పథంతో విశ్లేషించి చూసినట్లయితే, అందరం కలిసి ముందుకు సాగడానికి అనువైన సంక్షేమ రాష్ట్రాన్ని సాధించుకోగలుగుతాము అనేందుకు ఎన్నో స్పష్టమైన సూచనలు గుర్తించవచ్చు. వాటితో పోలిస్తే ఖర్చు భారం అనిపించుకోదు. అనవసరమనే ఆలోచన రాదు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఖర్చు చేస్తున్న నిధులను ఆదా చేయవచ్చు. ప్రత్యేకించి క్రిమి సంహారకాల ప్రభావంతోనూ, పోషకాహార లోపంతోను సతమతమవుతున్న రైతన్నను ఆదుకోవచ్చు.

## మహిళలు మరియు చిన్నారుల కోసం :

అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళలు, చిన్నారులే ఎక్కువగా పోషకాహార లోప సంబంధిత సమస్యలకు గురవుతున్నారు.

- ఈ కారణాల వల్ల అంగన్‌వాడీల ద్వారా మహిళలతో పాటు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ద్వారా చిన్నారులకు చిరుధాన్యాలతో చేసిన పదార్థాలను అందించడం చాలా ఉపయోగకరం. అప్పుడే రాష్ట్రంలో పరిపూర్ణంగా ఆరోగ్యవంతులైన, శక్తివంతులైన యువతరం రూపుదిద్దుకుంటుంది.

## సేంద్రీయ సేద్యం కోసం :

అంతే కాకుండా సేంద్రీయ వ్యవసాయ విధానాల ప్రకారం చిరుధాన్యాల సాగు చేపట్టినట్లయితే, రసాయన పదార్థాల కారణంగా ఏర్పడే వాతావరణ కాలుష్యాన్ని నివారించవచ్చు. ఆ విధంగా సగటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచవచ్చు.

# డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ

- సేంద్రీయ వ్యవసాయ విధానాలను అనుసరించడం వల్ల రసాయన ఎరువుల వాడకం తగ్గిపోతుంది. దీనిని గుర్తించకపోతే పెట్రోలియం ఉత్పత్తుల ధరలు ఆకాశానికి చేరుతున్న ప్రస్తుత నేపథ్యంలో వ్యవసాయం మరింత భారం కాకమానదు.
- మన పొరుగున ఉన్న రాష్ట్రాన్ని చూసి ఒక విషయాన్ని మనం కూడా నేర్చుకోవాలి. సేంద్రీయ సేద్యాన్ని అక్కడ విపరీతంగా ప్రోత్సహించడం జరుగుతోంది. అంతర్జాతీయ సంస్థల నుంచి అందుకోసం పెద్ద ఎత్తున పెట్టుబడులను కూడా ఆహ్వానిస్తోంది.

**పేద ప్రజానీకానికి :**

జాతీయ ఆహార భద్రత చట్టం సిఫార్సుల ప్రకారం ప్రతీ రేషన్ కార్డు మీద కనీసంగా ఏడు కిలోల చిరుధాన్యాలను అందిం చాల్సి ఉంది. ఇప్పటికే పోషకాహార లోపం సమస్యలతో సతమతమవుతున్న తెలంగాణ ప్రజలకు చాలా అన్యాయం జరిగింది. అందుకు కారణం ఈ సిఫారసును నిర్లక్ష్యం చేయడమే. ఇప్పటికైనా ఈ విషయంలో ముఖ్యంగా ఆహార విధానంలో సర్దుబాట్లు చేపట్టవలసి ఉంది.

**పట్టణ ప్రాంత వినియోగదారుల కోసం :**

టాక్సిక్ (విషం) ప్రభావంతో కూడిన ఆహార పదార్థాలనను అందించడంపై పట్టణ ప్రాంతాల్లోని వినియోగదారులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వారు చిరుధాన్యాల ఆహారం కోసం అమితంగా ఆసక్తి చూపిస్తున్నారు. ఈ కారణంగా పట్టణాల్లో చిరుధాన్యాల మార్కెట్ ఏటా విస్తరిస్తోంది. ఈ ధోరణి గమనించి వినియోగదారుల ఆకాంక్షలకు తగిన విధంగా మార్కెట్‌లోకి ఎక్కువ మొత్తంలో చిరుధాన్యాలను అందుబాటులోకి తీసుకురావాలి. అది కూడా స్థానికంగా ఉండే రైతులు పండించినవే అయి ఉండాలి. ఈ విధంగా చేసినట్లయితే, పర్యావరణ శ్రేయస్సు ఆశించే వినియోగదారుల సంఖ్య మరింతగా పెరుగుతుంది.

**(పి వి. సతీష్)**

*డైరెక్టర్*

**డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ**

National Convenor, Millet Network of India (MINI)
Member, International Panel of Expers on Sustainable Food Systems (IPES), Brussels
National Convenor, Southern Action on Genetic Engineering (SAGE)

**To**

**All Party Presidents, Secretaries & Manifesto Committees, Telangana**